క్లుప్తంగా

అడ్మిషన్లు ప్రారంభం

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలిపారు. దోస్త్ ద్వారా విద్యార్థులు కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. రెండో విడతలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు. ఈనెల 19 వరకు మూడో విడత అడ్మిషన్ల ప్రక్రియ ముగిసి 30 నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమతాయని తెలిపారు.

దేశ సమైక్యత మన ఆశయం కావాలి

సిరిసిల్లఅర్బన్: దేశ సమైక్యత మన ఆశయం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారి రవికుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన పార్టీ క్యాడర్ శిక్షణ తరగతుల్లో మాట్లాడారు. కొన్ని స్వార్థపర శక్తులు మతాన్ని రాజ్యాధికారం కోసం దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలు, ఆకాంక్షలను నిలబెట్టేందుకు యువత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోడం రమణ, నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్, జవ్వాజి విమల, ప్రశాంత్, శ్రీధర్, రమేశ్‌చంద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



ముస్తాబాద్: క్రీడలు మానసికోల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ నాయకుడు మంద బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో యువకులకు క్రికెట్ టోర్నీ నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. యువత ఒక లక్ష్యంతో పనిచేసి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. విజేతగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్, వెంకన్న, కరుణాకర్, యువకులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయ కమిటీ ఎన్నిక

చందుర్తి: మండలకేంద్రంలోని కొత్త చెరువు సమీపంలో నవరత్న దుర్గామాత ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా పత్తిపాక వెంకటేశ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సిరికొండ తిరుపతి, కోశాధికారిగా మోతే బాబు, ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులుగా దారం నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా దారం రామచంద్రం, మెంగని రవి, పోంశెట్టి తిరుపతి, లింగాల తిరుపతి, ఈర్ల బాబు, ఆలయ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా గంధం నారాయణ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా జరుపుకోవాలి



జెండా గద్దెకు భూమిపూజ చేస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకోవాలన్నారు. నాయకులు పుట్ట రవి, ప్రభాకర్, మైసయ్య, దేవరాజు తదితరులు ఉన్నారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్, అల్మాస్‌పూర్‌లోని రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ ఆదివారం తెలిపారు. ఈనెల 16న సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం మూడవ విడత వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, ఎన్జీవోలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి జయ తెలిపారు. రైతులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ముస్తాబాద్: ముస్తాబాద్ హనుమాన్ ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై కారు, బైక్ ఢీకొట్టిన ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ఆది మధు ఆదివారం బైక్‌పై వెళ్తుండగా, హనుమాన్ ఆలయ సమీపంలో ఓకారు ఢీకొట్టింది. ఈసంఘటనలో మధుకు తీవ్రగాయాలయ్యాయి. కారులో ఉన్న వారు మానవతా దృక్పథంతో మధును ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

వసతులు లేక ఇబ్బంది



అపరిశుభ్రంగా ముస్తాబాద్‌లోని ఆరోగ్య ఉపకేంద్రం



నీటి వసతి లేని తెర్లుమద్ది ఉపకేంద్రం

- ఆరోగ్య ఉపకేంద్రాల్లో కనీస వసతులు కరువు
- అపరిశుభ్రంగా కేంద్రాలు
- తాగునీటికి రోగులు, సిబ్బంది తిప్పలు
- పట్టించుకోని అధికారులు

ముస్తాబాద్: ప్రజారోగ్యాన్ని కాపాడే ఉపకేంద్రాలకు సుస్తీ చేసింది. కనీస వసతులకు దూరంగా ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం.. ప్రజల పాలిట శాపంగా మారిందన్న విమర్శలున్నాయి. కొన్ని కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాల లేమితో ఉన్నాయి. ముస్తాబాద్, ఆవునూర్, గూడెం, నామాపూర్, తెర్లుమద్ది కేంద్రాల్లో వసతులు కరువయ్యాయి.

మండలకేంద్రంలో.. ఇదీ పరిస్థితి

మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలి. కానీ ఉపకేంద్రానికే పరిమితం చేయడంతో 10వేల జనాభాకు రెండో ఏఎన్ఎం మాత్రమే ఇక్కడ పని చేస్తున్నారు. ఊరికి దూరంగా ఇందిరమ్మ కాలనీలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించారు. దీంతో రోగులు, గర్భిణులు, అక్కడి వరకు నడిచివెళ్తున్నారు. ఉపకేంద్రం పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. ఆకతాయిలు కిటికీల అద్దాలు ధ్వంసం చేశారు. తాగునీటి వసతి లేదు. వర్షాకాలంలో కేంద్రం ఉరుస్తుండడంతో రోగులు, సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి బుధవారం వచ్చే రోగులకు సరిపడా కుర్చీలు, ఫర్నిచర్ లేక కిందనే కూర్చుంటున్నారు. ఇక్కడ కనీసం ఎంఎల్‌హెచ్‌పీ, మొదటి ఏఎన్ఎం కూడా లేరు. రెండో ఏఎన్ఎం, ఆశావర్కర్లు మాత్రమే పదివేల జనాభాకు చికిత్సలు అందిస్తున్నారు.

పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా..

ఆవునూర్ ఉపకేంద్రంలో నీటివసతి లేదు. మరుగుదొడ్ల కోసం తీసిన ట్యాంకులు వృథాగానే ఉన్నాయి. సీసీ లేకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగాయి. కనీసం నడిచేందుకు వీలులేదు. తెర్లుమద్దిలో శాశ్వత భవనం ఇటీవలే నిర్మించారు. అక్కడ రన్నింగ్ వాటర్ లేదు. కేంద్రం చుట్టుపక్కల పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉంది. నామాపూర్‌లో ఇరుకు గదుల్లో ఉపకేంద్రం నిర్వహిస్తున్నారు. పోతుగల్ శివారులో నిర్మించిన ఉపకేంద్రంలో మందుబాబులు రాత్రివేళ అడ్డా వేస్తున్నారు. పలు కేంద్రాలకు ఎంఎల్‌హెచ్‌పీలు ఆలస్యంగా వస్తున్నారని రోగులు పేర్కొంటున్నారు. ప్రతి బుధవారం నిర్వహించే ఇమ్యూనైజేషన్‌లో టీకాలు తీసుకున్నవారిని అరగంట పరిశీలనలో ఉంచాలి. కానీ ఉపకేంద్రాల్లో వసతులు లేక ఎండలో, చెట్లనీడలో రోగులు ఉంటున్నారు.

కిటికీలు పగులగొడుతున్నారు



ఆరోగ్య ఉపకేంద్రం కిటికీలను ధ్వంసం చేస్తున్నారు. చెత్త వేయవద్దని కాలనీ వాసులకు చెప్పినా వినడం లేదు. అన్ని వసతులు ఉన్నాయి. అన్ని మందులు అందుబాటులో ఉంచాం. మొదటి ఏఎన్ఎం పోస్టు ఖాళీగా ఉంది.

– సరోజన, ఆశవర్కర్, ముస్తాబాద్

దూరంగా నిర్మించారు



ముస్తాబాద్‌లో 30 పడకల ఆసుపత్రి నిర్మించాలి. ఉపకేంద్రం కూడా ఊరికి దూరంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రంలో కనీస వసతులు కల్పించడం లేదు. ప్రతి బుధవారం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

– మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ

వసతులు కల్పిస్తాం

ఆరోగ్య ఉపకేంద్రాల్లో కనీస వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఎంఎల్‌హెచ్‌పీ పోస్ట్ ముస్తాబాద్‌లో లేదు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు చేపడుతాం. పారిశుధ్యం, తాగునీటి వసతులకు పంచాయతీ అధికారులు సహకరించాలి. ప్రజలు ఉపకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

– రజిత, జిల్లా వైద్యాధికారి

బీసీలు హక్కుల కోసం ఉద్యమించాలి



జెండా ఆవిష్కరిస్తున్న సమితి ప్రతినిధులు

సిరిసిల్లకల్చరల్: బీసీలు తమ సామాజిక హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు దొంత ఆనందం, అధికార ప్రతినిధి వెంకటియాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పాతబస్టాండ్‌లోని నేతన్న సర్కిల్ వద్ద సమితి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. విద్య, ఉద్యోగావకాశాల్లో బీసీల వాటా చెదిరిపోకుండా ఉండేందుకు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలన్నారు. అంబేడ్కర్ ఆలోచనలే స్ఫూర్తిగా ఆత్మగౌరవ పోరాటం చేయాల్సిన తరుణం ఇదేనన్నారు. సమితి ప్రతినిధులు డాక్టర్ జనపాల శంకరయ్య, దొంత దేవదాస్, ఏనుగుల ఎల్లయ్య, వెంగల లక్ష్మణ్, శ్రీనివాస్, గజ్జెల్లి రాంచంద్రం, ముత్తయ్యగౌడ్, కైరంకొండ నర్సింగ్, బూర దేవానందం, దుపంటి కిషన్, మిరియాల లక్ష్మణరావు, బాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న తుల ఉమ, నాయకులు

ముస్తాబాద్: సామాజిక విప్లవకారుడు దొడ్డి కొంరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ అన్నారు. మండలంలోని గూడెంలో ఆదివారం దొడ్డి కొంరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుగుల కనకయ్య, కనమేని చక్రధర్‌రెడ్డి, సీఐ దగ్గు మల్లేశ్, బెంద్రం శ్రీనివాస్, బాలయ్య, బట్టు తిరుపతి, బైతి నవీన్, బెదుర మల్లేశం, అంజిరెడ్డి, కొమ్ము బాలయ్య, గోపాల్‌రావు, సావిత్రి, శ్రీనివా స్‌రావు, సరిత, శాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్లలో ఏఎంసీ డైరెక్టర్ నక్క శ్రీనివాస్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగిపల్లి ఇస్తారు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు తుడుము రవీందర్, యూత్ నాయకులు దయ్యాల అంజి, గ్రామ పెద్దలు నాగ రాజు, సతీశ్, లింగయ్య, తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

సిరిసిల్లటౌన్/వేములవాడ/గంభీరావుపేట/ఇల్లంతకుంట: సిరిసిల్లలోని ప్రభుత్వ పాఠశాలలో 1976–77లో ఎస్ఎస్‌సీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని రేణుకాదేవి ఫంక్షన్‌హాల్ నిర్వహించారు. అప్పటి గురువులు ఎన్‌సీసీ మేజర్ నారాయణ, వి. రాజిరెడ్డి, బాలగంగాధర్, బాపురెడ్డి, పత్తిపాక ఆనందం తదితరులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు కోడం శ్రీనివాస్, నేరెళ్ల హన్మంతు, గర్దాస్ శ్రీనివాస్, మెట్టు రామస్వామి, వైద్య వరప్రసాద్, గన్నమనేని రాజేశ్వర్‌రావు, పి. రవీంద్రరావు, బుర్ర అంజయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణంలో 2004–05లో స్థానిక ఉజ్వల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అదే పాఠశాలలో నిర్వహించారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. గంభీరావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1977 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. అప్పటి గురువుల సేవలను కొనియాడారు. ఇల్లంతకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1981–82లో ఎస్సెస్సీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాఠశాలలో నిర్వహించారు. సిరిసిల్ల ఎంఈవో దూస రఘుపతి, కొయ్యడ లింగయ్య, దొంతుల శ్రీనివాస్, సారనారాయణ, మల్లారెడ్డి, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో..



గంభీరావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

నాణ్యత ఉంటే నమ్మకమైన వ్యాపారం



బంపర్ డ్రాలో బుల్లెట్ బండిని దక్కించుకున్న దంపతులు

సిరిసిల్ల: నాణ్యత ఉంటే నమ్మకమైన వ్యాపారం సాగుతుందని సిరిసిల్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటుకం సత్తయ్య అన్నారు. ఆదివారం పద్మనాయక కల్యాణ మండపంలో రాధామాధవ్ షాపింగ్ మాల్ బంపర్ డ్రా నిర్వహించారు. మొదటి బహుమతి రాయల్ ఇన్‌ఫీల్డ్(బుల్లెట్) బండిని టి.పూజ గెలుచుకోగా, రెండో బహుమతిగా హోండా ఆక్టివా బండిని ఈ.శ్రీలత, మూడో బహుమతి ఎలక్ట్రికల్ బండిని కె.కస్తూరి, నాలుగో బహుమతిని బి.బాలయ్య, ఐదో బహుమతులను కె.నందు, సీహెచ్.శ్రీనివాస్ గెలుచుకున్నారు. కార్యక్రమంలో షాపింగ్‌మాల్ నిర్వాహకులు రాజూరి వాసుదేవ రాయలు, వంశీశోభన్, పట్టణ ప్రముఖులు, వినియోగదారులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

వేములవాడ: పట్టణంలోని మల్లారం రోడ్డులో ఆదివారం ఉదయం పారిశుధ్య పనుల్లో ఉన్న పెంట గంగవ్వ, సైలిల్ పుష్పలతపై అదే ప్రాంతానికి చెందిన రాజన్న కార్‌వాష్ యజమాని సాయికిరణ్ దురుసుగా ప్రవర్తించాడు. తమ విధులకు ఆటంకం కల్గించాడని పేర్కొంటూ టౌన్ సీఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. అలాగే సూపర్‌వైజర్ మహేందర్‌పై సైతం సదరు యజమాని దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి ఏఈ నర్సింహస్వామికి సైతం వినతిపత్రం అందించినట్లు గంగవ్వ, పుష్పలతలు తెలిపారు.

వెండి కిరీటం బహూకరణ



బోయినపల్లి: తడగొండ గ్రామ పోచమ్మ తల్లి నూతన ఆలయంలో భక్తులు ఆదివారం తిరుగు బోనం సమర్పించారు. అమ్మవారికి గ్రామానికి చెందిన వేముల కార్తిక సత్యం దంపతులు వెండి కిరీటం అందజేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

రేణుకామాత గౌడ సంఘం కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

వేములవాడ: పట్టణంలో రేణుకామాత గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని ఎల్లగౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంగళ శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా భైరగొని మల్లేశం గౌడ్, కోశాధికారిగా విక్కుర్తి అంజయ్య, గౌరవాధ్యక్షులుగా పొన్నం రవిచంద్రగౌడ్, పులి రాజుగౌడ్, సభ్యులుగా బాలసాని తిరుపతిగౌడ్, పులి రాంగోపాల్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు.



రుద్రంగి: మండలకేంద్రంలోని రామకిష్టాపూర్ కాలనీలో వీధి దీపాలు (బల్బులు) వెలగక అంధకారం నెలకొంది. రాత్రయితే చాలు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వీధి దీపాలు వెలగక నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రాందాస్, పంచాయతీ కార్యదర్శి 9666555442

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కలెక్టర్ ఏడాది పాలనపై హర్షం



కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్లటౌన్/తంగళ్లపల్లి: జిల్లా కలెక్టర్‌గా సందీప్‌కుమార్ ఝా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కలెక్టర్‌ను కాంగ్రెస్ తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు జాలుగం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కలిసి శాలువా కప్పి సన్మానించారు. కలెక్టర్ సంక్షేమ పాలనను అభినందించారు. నాయకులు గడ్డం మధుకర్, పొన్నాల పరుశరాములు, ఆరెపల్లి బాలు, గుండెల్లి శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల అర్బన్ : పెద్ద బోనాలలో డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ఆలయానికి తరలివెళ్తున్న మహిళలు

ఘనంగా పోచమ్మ బోనాలు

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల పట్టణ పరిధి పెద్ద బోనాలలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కోనరావుపేట మండలంలోని మరిమడ్లలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు. ఇల్లంతకుంట మండలంలోని ముస్కానిపేట, పత్తికుంటపల్లిలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో దప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు.



కోనరావుపేట: మరిమడ్లలో..

'సీఎంను విమర్శించే స్థాయి ఆగయ్యకు లేదు'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి చేపడుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఓ వైపు సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతుంటే బీఆర్ఎస్ ఉనికి కోసం చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు ఎస్కే గౌస్, రాములు, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, రాజునాయక్, బుచ్చాగౌడ్, అంతర్పుల గోపాల్, చెన్ని బాబు, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, పందిర్ల శ్రీనివాస్, సురేశ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులను కప్పి పుచ్చుకునేందుకే ఆరోపణలు

తంగళ్లపల్లి: ఇన్ని రోజులు దోచుకున్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎదుటి వారికి సవాళ్లు విసరడం కాదని చిత్తశుద్ధి ఉంటే ముందుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లైవ్ డిటెక్టర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. సెస్ సంస్థలో బీఆర్ఎస్ బడా నాయకుడు కోట్లు కుంభకోణానికి పాల్పడితే, మరో పార్టీ నాయకుడు విద్యుత్ బిల్లు ఎగ్గొట్టి దోపిడీ చేశాడన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, లింగాల భూపతి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి బాలు, పొన్నాల పరుశురాం, శ్రీకాంత్ గౌడ్, రాము, మధుకర్, రాజు, భరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.